ENADU

22 MAY 2020

## విదేశాల నుంచి వస్తే క్వారంటైన్ తప్పనిసరి : మల్లాడి

**యానాం:** విదేశాల నుంచి వచ్చిన వారిని 14 రోజులపాటు క్వారంటైన్ చెయ్యకుండా ఇళ్లకు వెళ్లడానికి అనుమతించేది లేదని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు స్పష్టం చేశారు. మలేసియా నుంచి ఇద్దరు దంపతులు యానాం రాగా క్వారంటైన్ పూర్తయ్యాకే అనుమతిస్తామన్నారు.

SAKSHI

22 MAY 2020

## ఉద్యోగులకు పూర్తి వేతనాలు

యానాం: ప్రభుత్వ ఉద్యోగులకు మే నెల జీతాలు పూర్తిస్థాయిలో ఇవ్వనున్నారు. ఈ మేరకు గురువారం పుదుచ్చేరి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మే నెల జీతాల్లో కోత పెట్టనున్నామని ప్రకటించిన నేపథ్యంలో మంత్రి కందసామి, నమశ్శివాయం ఆ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. దీంతో మే నెల జీతాలు పూర్తిస్థాయిలో ఇవ్వనున్నారు. ఈ నిర్ణయాన్ని యానాంలోని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

22 MAY 2020 PRAJA SAKTHI

## ఆటోమేటిక్ శానిటైజర్ యంత్రం రూపకల్పన

యానాం : అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో సెన్సర్ ద్వారా పనిచేసే ఆటోమేటిక్ శానిటైజర్ యంత్రాన్ని రూపొందించారు. ఈ శానిటైజర్‌ను కళాశాల ఇసిఇ విభాగం రూపొందించిందని ప్రిన్సిపల్ డాక్టర్ సోలన్ తెలిపారు. ఈ పరికరాన్ని పరిపాలనాధికారి కార్యాలయంలో అర్‌ఎ శివరాజ్ మీనా, ఎస్‌పి భక్తవత్సలం పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందిని వారు అభినందించారు.